


# రాజు తలిస్తే...

సురభి మనోహరరావు

భగవంతుడికీ — భాగ్యవంతుడికీ, పేరులోనే కాదు, తీరులోనూ సవాలక్ష పోలిక లున్నాయి. మచ్చుకి:

ఇద్దరూ క్రిందివాళ్ళ పాలిట పైవాళ్ళే!

ఇద్దరూ కూడా, ఏది, ఎప్పుడు— ఎందుకు చేస్తారో మానవమాత్రుడికి అంతుబట్టదు.

ముఖ్యంగా ఇ ద్దరూ కర్మఫల ప్రదాతలే!

* * *

"వాడు భాగ్యవంతుడి బిడ్డ" అనడానికి— "నోట్లో వెండి చెంచాతో పుట్టాడ" డంటారు ఇంగ్లీషు వాళ్ళు. (పాపం! వాళ్ళకి బంగారం సంగతి తెలీదేమో!)

రంగనాథంగారు ఇంగ్లీషువారు కారు గనుకనూ— ఇంగ్లీషువారు గాకున్నా, వాళ్ళ ఆచార వ్యవహారా లనూ, సాంప్రదాయాలనూ, తరతరాలుగా, నరనరానా జీర్ణించుకొన్నవారు గనుకనూ, వారి ఏకైక పుత్రరత్నం "వీర వెంకట సత్యనారాయణ వరప్రసాదరావు" నోట్లో "బంగారపు" మళ్ళీ మాట్లాడితే (మనది రత్న గర్భ గనుక) "రవ్వలు పొదిగిన" చెంచాతో పుట్టాడందాం!

సదరు "చినబాబు"గారు (స్థల—కాలాభావాల కారణంగా మనం వారిపేరుని గాలికొదిలి, వారి ఆశ్రిత వర్గం పెట్టిన గౌరవ నామాన్ని మాత్రమే పట్టుకుని ప్రాసీడవుదాం), సాటివారందర్లాగానే అయిదోయేట కాన్వెంట్లో కాలుమోపి, క్లాసుల గుమ్మాల్ని చకచకా దాటేసి, పదోయేట అయిదో స్టాండర్డ్‌కి చేరుకున్నారు. ఏకసంథాగ్రాహి గనుక, "నీతోటి వారిని నీకువలె ప్రేమించుము" అన్న కరుణామయుని సూక్తిని వినగానే ఒంట బట్టించుకున్నారు. నమ్మినదాన్ని ఆచ

క్షమించడం ఉత్తమ పురుష లక్షణం గనుక తండ్రితో పోరాడి—అలిగి— తన ఆశ్రితవర్గానికి కొన్ని సౌకర్యాల్ని కల్పించేందుకు సంకల్పించారు. అయితే, ఆ సంకల్పం కూడా దేవుడి దయలా, దేశంలోని సంపదలా, శతాధికంగా వున్న బాబుగారి భృత్యవర్గంలో కేవలం ముగ్గురిమీదే కేంద్రీకృతమైంది.

మొదటివాడు బాబుగారి గుమాస్తా. పూర్వం ఎక్కడో అద్దెకొంపలో ఉన్న ఆయనకు, కుటుంబంతో సహా అయ్యగారి అవుట్‌హౌస్‌లో అద్దె లేకుండా నివసించే భాగ్యం కలిగింది. రెండోవాడు గుమాస్తా కొడుకు. వీధిబడిలోంచి బాబుగారి కాన్వెంట్‌లోకి మారాడు. మూడోవాడు ఊరి బయటి మురికిపేటలో, మునిసిపాలిటీవారి స్థలంలో పాక వేసుకుని ఉంటూన్న డ్రైవరు. అతని బస, అవుట్ హౌస్‌కి అనుకుని ఉన్న ఒకప్పటి గుర్రపుశాలకి మారింది. (ఇప్పుడందులో గుర్రాల్లేవు గానీ, దానికి ఎదురుగా ఉన్న గారేజిలో కారుంది.)

ఈ మార్పులకి రంగనాథంగారు విధిలేక ఒప్పుకున్నా, కొడుకులో ఇలాంటి పనికిమాలిన "అవగుణాలు" తలెత్తడం ఆయన బ్లడ్‌ప్రెషర్ని బాగా పెంచింది.

ఇంతలో (పాత) దేవదాసుగారు "బాదే సౌఖ్యమనే....." అంటూ పాట పాడేరు. ఆ పాటని "ఎదుటివాడి బాదే నీకు సౌఖ్యం" అని అర్థం చేసుకున్న రంగనాథంగారి భృత్యశతం, "పెదబాబు"గారి బాదే తమకు సౌఖ్య సూచకమనుకుని ఆనందపడిపోయి, "చినబాబుగారి తీరే వేరు! ఆయనకి పేదోళ్ళమీద ఇప్పుడే ఇంత దయుంటే—పెద్దయ్యాక మరెంత ఉంటుందో" అంటూ, తమ వంతు "దయ"కోసం కలలు గంటూ ఎదురు చూస్తున్నారు.

ఇవన్నీ పట్టించుకోని కాలం, గానుగెద్దులా సాగిపోతూనే ఉంది. చినబాబుగారు పై చదువులకి పట్నం వెళ్ళగా, ఖరీదైన కాన్వెంటు చదువు తనకి ఇమడక, తండ్రికి వారసత్వం వహించడానికి తర్ఫీదై, ఏదో దుకాణంలో పద్దు వ్రాసుకుంటున్నాడు గుమాస్తా కొడుకు. "కుక్కకి నెయ్యి ముడుద్దా! దొరల చదువు ఈ దిక్కుమాలిన వాడికేం సరిపడుద్ది? దేనికైనా ప్రాప్తం ఉండాలి" అనుకున్నారు జనం.


* * *

"చదువులలో సారమెల్ల" చదివిన చినబాబుగారు ఈమధ్యే ఇంటికొచ్చేశారు. చేయాల్సిన పనేమీ లేకపోవడంతో, కాలం గడవక వారికి "బోరు" కొడుతోంది. అందుకే ఆరింటికే బెడ్ కాఫీ త్రాగినా, తొమ్మిదింటిదాకా నిద్రపోవడం అలవాటు చేసుకున్నారు. "షేవింగ్"కి కూడా మంగల్నింటికి పిలిపించుకోవడం మాని, తామే స్వయంగా గడ్డం గీసుకుంటున్నారు.

కొడుకు "బేరానికి" మార్కెట్లో రెండు మూడుచోట్ల ఎరవేసి, పోటీ సృష్టించి కాచుక్కూర్చున్నారు రంగనాథంగారు.

అలాంటి రోజుల్లో, ఒక శుభోదయాన, మేడమీద తన పడగ్గది కిటికీ ముందరి బల్లమీద షేవింగ్ సరంజామా సర్ది, కన్నెకమ్మకి సిద్ధమవుతున్నారు చినబాబుగారు. నిద్ర పూర్తిగా వదల్లేదు. గడ్డానికి సబ్బు పట్టించి, యథాలాపంగా కిటికీలోంచి చూశారు. డ్రైవర్ ఉంటూన్న రేకు షెడ్ చాటున ఏదో మెరిసినట్లయింది. కళ్ళు నులుముకుని, నిద్ర మబ్బు వొదిలించుకొని మళ్ళీ చూశారు. అవుట్‌హౌస్ వెనుక గల కప్పులేని స్నానాల గదిలో ఎర్రటి గాజులున్న తెల్లని చెయ్యొకటి పైకిలేచి, నీలం రంగు చీరని గోడకున్న చిక్కొయ్యమీద సర్దుతోంది. లేత యెండలో వింతగా మెరుస్తున్నాయి గాజులు. ఆ చెయ్యి తాలూకు వ్యక్తి మాత్రం కనిపించడం లేదు. చీర కొయ్యమీద స్థిరపడగానే చెయ్యి కూడా మాయమైంది. కుతూహలంగా లేచి నిల్చుని మరీ చూశారు చినబాబుగారు. కప్పులేని బాత్రూం, అక్కడ్నుంచి నేలతో సహా క్లియర్‌గా కనిపించే అవకాశం ఉన్నా, ప్రక్కనున్న రేకు షెడ్ అడ్డం కావడంతో కేవలం తల మాత్రమే కనిపిస్తోంది లీలగా. పది నిముషాలు అలాగే నిలబడిపోయారు. స్నానం పూర్తయిందేమో! వెంట్రుకలు తడవకుండా పైకి ముడిపెట్టిన సిగ, ఎండలో తమాషాగా మెరుస్తూ వూగుతోన్న గాజురాళ్ళ గిల్టు లోలాకులా, సూర్యకాంతిని చెదరగొడుతూ అక్కడక్కడా నిలిచి ఉన్న నీటి బిందువుల్తో వింతగా మెరుస్తూన్న మంచులో తడిసిన గులాబి సందానంలాంటి ముఖమూ, సిగకట్టు నుండి తప్పించుకుని బయటపడి, తడిసిన మెడని వెంట్రుకలు అల్లి బిల్లిగా అంటుకుని ఉన్న నున్నటి మెడా—గుండ్రటి భుజాలూ—వాటి దిగువ సమర్థుడైన శిల్పి శ్రద్ధగా మలిచినట్లున్న ఒంపులున్న ఒక శరీరం లేచి నిలబడింది. రెండు పురుష నేత్రాలు తనని శల్యపరీక్ష చేస్తున్నాయని తెలియక కాబోలు తీరిగ్గా కొయ్యమీది చీర అందుకుని, మెడమీది తడిని అద్దుకుంటూంది. చినబాబుగారామెని గుర్తుపట్టారు. "గుమాస్తా కోడలు కట్టుకునే మాసిక గుడ్డలు ఇంతటి అందాన్ని దాచిపెడుతున్నాయా!" అనుకుని, కుతూహలం మరీ ఒత్తిడి చేయగా, కాళ్ళెత్తి, మునివేళ్ళమీద నిలబడి మరీ చూశారు. లాభం లేదు—అంతకన్నా ఎక్కువ కనిపించదు. పాడు రేకషెడ్డు నిండా అడ్డమవుతోంది. చీరని ఒంటికి చుట్టబెట్టుకుని ఆ అమ్మాయి ఇంట్లోకెళ్ళి

వెలువడిన 10 రోజుల్లోనే 10,000 కాపీలు అమ్ముడయి తెలుగు ప్రచురణ రంగంలో
సంచలనం రేకెత్తిస్తున్న నవల
యద్దనపూడి సులోచనారాణి
నవ్య సాహితీ సుమం శ్వేత గులాబి రెండవ ముద్రణ వెలువడింది!
వెల: రూ.12/-
పోస్టులో తెప్పించుకోవాలంటే 10 రూ.ల M.O. చేయండి. 2 రూ.లకి వి.పి. పెట్టి పంపిస్తాము!
ప్రతులకు: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, 3237 రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-500 003




పోగా, ఈ సంకటి చూసే పడిపోయినట్లుగా ఫీలయ్యారు చినబాబుగారు.

రోజంతా పరధ్యాన్నంగా — పిచ్చిగా ఆలోచిస్తూ గడిపారు. రాత్రి నిద్ర కూడా పట్టలేదు. మర్నాడు అదే వేళకన్నా కొంచెం ముందుగానే కిటికీ దగ్గర మకాం వేశారు. గుమాస్తా స్నానం ముగించి, సూర్యుడికి నమస్కరించి ఇంట్లోకెళ్ళిపోయాడు. అయిదు నిమిషాలు గడిచాయి. చినబాబుగారి సహనాన్ని చంపేసిన చిరాకు, చిగురెత్తుతూన్న వేళకు, వారి గుండె దడని హెచ్చిస్తూ వచ్చిందా అమ్మాయి. చెవిలో నీరావెగాని వేసుకోందేమో! జాలు రెగతో ఉన్న తలని ఒక ప్రక్కగా వంచి చెవి దిగువ కొ వేళ్ళతో రుద్దుకొంటూ నిలబడింది కాస్సేపు. ఆ తర్వాత, కొంగు నోట గరచుకొని, జాకెట్ విప్పి కొయ్య మీదవేసి కూర్చుండిపోయిందా క్షణం. రెండు నిముషాలకి చేయి పైకిలేచి, చీరని చిలక్కొయ్య మీద వేసి నాయమైంది. అలాగే చూస్తూ నిలబడ్డారు చినబాబుగారు. ఇంట్లోంచి గుమాస్తా భార్య వచ్చింది. తల బుద్ది నీళ్ళు పోసిందేమో —వెళ్ళిపోయింది. బాబుగారు లేచి నిలబడ్డారు, ఫలితం ఉండదని తెలిసినా. మరో రెండు నిముషాలకి ఆ అమ్మాయి లేచి నిలబడింది. రెండు చేతులూ పైకెత్తి తుండుతో తల తుడుచుకోసాగింది. చేతులెత్తేపాటు, భుజాలూ, ఎదా—అంతగా కదులుతున్నాయి. కళ్ళెత్తి అటూ—ఇటూ ఒంగినూశారు, ఒళ్ళు బిగుసుకు పోయిన బాబు గారు. అసహనంగా విలవిల్లాడారు. ప్రక్కింటి పెదవిని పై పళ్ళతో బిగబట్టి మళ్ళీ నిటారుగా నిలబడ్డారు.— తుండుని పక్కన పడేసి, చీర చుట్టబెట్టుకుని, రెండు జబ్బలు ఎడం నుంచి జుట్టు వీపుగా ముందుకేసుకుని, వేళ్ళతో చిక్కు విడదీస్తూ, వీరెండకు తలారబెట్టుకుంటూ ఒక నాలుగైదు నిముషాలుండి ఇంట్లో కెళ్ళి పోయింది.

ఆ తర్వాత కూడా అదే దృశ్యం కళ్ళముందు కదలాడుతూ ఉంది చినబాబుగారికి. తీవ్రాలోచనలో పడ్డారు. ఒక గంటసేపటికి—వారి పెదాల మీద చిర్నవ్వొకటి లాస్యం చేసింది జ్ఞానోదయమైన వాడికిలా! అంతే! సాయంత్రానికల్లా డ్రైవర్‌కి అల్టిమేటం జారీ అయింది. "షెడ్ ఖాళీ చేసి వేరే ఎక్కడైనా ఇల్లు చూసు" కొమ్మని.

తమకేదో ఒరగబెడతాడనుకొన్న చినబాబుగారే ఇలా షెడ్ ఖాళీ చేయమనడంతో మతి పోయింది డ్రైవర్‌కి. ఆ వార్త క్షణంలో నౌకరి ఆశ్రిత వర్గానికంతటికీ వ్యాపించి, భగవత్తత్వంలాతలా ఒకరకమైన అనుభూతి కల్గించింది. కొందరికి విచారమూ, కొందరికి సంతోషముగా, మరికొందరికి నిర్లిప్తతా అనుభూతమైనా పైకిమాత్రం అందరూ సానుభూతినే ప్రదర్శించారు. అయితే, అసలు విషయం ఎవరి వూహకూ అందలేదు.

పోయిన మతిని కూడగట్టుకొన్న డ్రైవరు, పెదబాబుగారితో మొరపెట్టుకున్నాడు. "మిమ్మల్ని నమ్ముకుని బ్రతుకుతున్నాం. నా పాత గుడిసెని ఎవరో ఆక్రమించుకున్నారు. అది మునిసిపాలిటి స్థలం. వాళ్ళని వెళ్ళగొట్టే హక్కు నాకులేదు. మరో పాక వేసుకోవడానికి ఎక్కడా స్థలంలేదు. అద్దె ఇంటి జోలికెళ్తే నాకొచ్చేది (మీరిచ్చేది అనికాదు) చాలదు. కనుక తాము కనికరించి షెడ్లోంచి వెళ్ళగొట్టకుండా చూస్తే—తమ పేరు చెప్పుకుని దీపం పెట్టుకుంటా" నన్నాడు.

ఆనవాయితీగా అన్నాడే గానీ, నిజంగా దీపం పెట్టుకోడని తెలుసు రంగనాథం గారికి. ఎందుకంటే, షెడ్లోనూ కరెంటుంది. సేవకులందరికీ యజమానుల పట్ల సహజంగా ఉండే నిరసన భావమూ తన పట్ల డ్రైవరుకుంది. అలాంటప్పుడు అతడిని తనెందు కాదుకోవాలి? అదీగాక, పదేళ్ళ క్రితం "దారి తప్పుతున్నాడేమో" ననుకొన్న కొడుకు ఈనాడు తిరిగి దార్లోకొస్తూన్న సూచనలు కనిపించి, తన మనసులో అప్పుడే ఒక దీపం వెలిగింది. అందు కాయనకు బోల్డు ఆనందంగా ఉంది. అయినా పైకిమాత్రం "వాడు కాంపౌండులో గార్డెన్ వేయించాలని పట్టుదలగా ఉన్నాడు. షెడ్ పెరికివేయకపోతే స్థలం ఎక్కడుంటుందీ? అదీగాక, నేను చెబితే మాత్రం వాడు వింటాడా? ఆనాడు నిన్నిక్కడికి రప్పించమన్నాడు నేనొద్దంటే విన్నాడా? ఏంచేస్తాం! ఈ కుర్రకారు తీరింతే! మరో ఉపాయం ఏదైనా ఆలోచించుకో!" అన్నారు విచారంగా.

విషయం తెలిసిన గుమాస్తా వేదాంతిలా నవ్వాడు. ఆయన కొడుకు "వాళ్ళు వెళ్ళిపొమ్మనాక తప్పుతుందా? మా వంతు ఒస్తుందెన్నడో" అన్నాడు. ఆ మాటతో మిగతా వాళ్ళు కూడా బెంగెట్టుకొని, వెనుకటికి తాము కన్న కలల్ని జరుగుతున్నదాంతో పోల్చుకుని, "కారణమేమిటా" అని రిసెర్చ్ చేసి "పెద్దాళ్ళ తీరింతే" అని దీ సిస్ వెలువరించి, షెడ్డుపీకి పోగువేశారు.

ఆ తర్వాత చినబాబుగారు రెండ్రోజులు సంపూర్ణ నేత్రానందం పొందినవారై, తమ దాహం ధనదాహంలా తీర్చేకొద్దీ మరీ పెరుగుతూండడంతో—మరో అడుగు ముందుకువేసే ఆలోచనతో కిటికీ దగ్గర నిలబడ్డారు, మామూలుగా. సూర్యుడికి దండంపెట్టి ఇంట్లో కెళ్ళబోతోన్న ముసలి గుమాస్తా తల కాకతాళీయంగా యజమాని మేడ గదివైపు తిరిగింది. అక్కడ చినబాబుగారు నిలబడి ఉండడం కనిపించి, అనుభవంతో తెల బారిన తలలో ఏదో అనుమానం పొడసూపి, క్షణంలోనే జరుగుతూన్న విషయాల్తో సమన్వయించి స్థిరీకరించుకొనడం గూడా జరిగి పోయింది.

ఆ మధ్యాహ్నం రంగనాథంగారి సన్నిధిలో చేతులు కట్టుకు నిలబడి 'షెడ్డు రేకులు అలాగే పడి ఉన్నాయిగదా, తమ సెలవైతే నాలుగు రేకులు తీసుకెళ్ళి బాత్రూంమీద కప్పుకుంటా" నన్నాడు. "ఆ వ్యవహారం నాకేమీ తెలీదు, చిన బాబుగార్నడుగు" అని పెదబాబు గారంటే, "వాటితో అవసరం ఉండేగదా షెడ్డు పీకించాను! నీకిస్తే ఎలా?" అన్నారు చినబాబుగారు చిరాగ్గా. ఆ మాటలంటున్నప్పుడు కుర్ర యజమాని ముఖంలో మెదిలిన భావాలకు భాష్యం చెప్పుకుని "నేను వూహించింద అక్షరాలా నిజమే" అనుకున్నాడు గుమాస్తా.

ఆ తర్వాత నాలుగు రోజులకే, గుమాస్తా కొడుకు, తను పనిచేసే కొట్టుకు దగ్గర్లో చవగ్గా ఒక ఇల్లు అద్దెకు కుదిరిందని, భార్యా సమేతంగా వెళ్ళిపోతూ సెలవు తీసుకొంటున్నప్పుడు చినబాబు గారు చనువుగా "ఇక్కడ మనిల్లుండగా ముసలాళ్ళ నొదిలిఅద్దెకొంపలో వేరుకాపరం పెట్టడమెందుకూ" అన్నప్పుడు వారివేపు మవునంగా ఆ జంట చూసిన చూపులకి అర్థం తనకొక్కడికే చూచాయిగా బోధపడి, ముఖం తిప్పుకొన్నారు చినబాబుగారు.

పరిజనానికి మాత్రం "నెయ్యి ఇమడని కుక్క" సామెత మరోసారి జ్ఞాపకం వచ్చింది. *